



జ్ఞాన యోగం


పద్య

ముక్తి మార్గము









సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ముక్తి మార్గము

(ఆధ్యాత్మికము)



కవి కిశోర

గోశికొండ మురారి

ఓం నమో భగవతే వాసుదేవాయ

ముక్తి మార్గము



రచయిత

"కవికిశోర"

గోశికొండ మురారి పంతులు

1 శ్రీపతినెల్లప్పుడు మనస్సులో
చింతనజేయుచునుండుమురా
పాపంబులు దరిజేరకత్రుటిలో
పటాపంచలై పోవునురా ॥ ॥ శ్రీ ॥

2 మహాత్ములుపదేశించిన మాటలు
మరవక వినుచు తరించుమురా
ఇహమున గృహస్థ ధర్మంబులతో
మహానందముగా చరించరా ॥ శ్రీ ॥

3 త్రికాలసంధ్యలానర్చుచునిరతము
త్రిపుటి మహాత్మ్యము కనుగొనరా
సకాల ధ్యానము ప్రాణాయామము
సల్పుచు ఫలితములందుమురా ॥ శ్రీ ॥

4 లెక్కలేని జన్మల ఊబిలో
చిక్కుబడియు చింతించకురా
చక్కనిది మానవజన్మంబని
సర్వేశ్వరునిక మరువకురా ॥ శ్రీ ॥

5 బిందు విలాసాల్ విడచిపెట్టిన్
బొందిలో ప్రాణము కనుగొనరా
అందగాడవై యున్నప్పటికి
అపమృత్యువు నినువిడువదురా ॥ శ్రీ ॥

6 బంధు మిత్రులే శాశ్వతమనుకొని
భ్రమలోబడి చింతించకురా
ఎందరుండినను వెళ్ళుదురెపుడో
సుందరదేవుని కనుగొనరా ॥ శ్రీ ॥

7 పలుకోసమునైన నసత్యమాడకు
పదుగురుమెచ్చగ నడువుమురా
ధరలో సత్యమె భగవంతుండని
ఎరుగుచుండి జీవించుమురా ॥ శ్రీ ॥

8 సజ్జన సహవాసము దైవభక్తి
సల్పుచు సాధన చేయుమురా
నిర్జన ప్రదేశమునగూర్చుండి
నిరంజనుని ధ్యానించుమురా ॥ శ్రీ ॥

9 ఈశ్వర భక్తి దృఢముగనున్న
ఇబ్బందులు విడిపోవునురా
శాశ్వతమైన సుఖములబ్బుటకు
సదాకృషిని నొనరించుమురా ॥ శ్రీ ॥

10 ఇల్లు పిల్లలిల్లాలును సహితము
ఇబ్బందుల పాల్ జేయకురా
మెల్లగ వ్యామోహంబును వదలుచు
ముక్తి కొరకు తపియించుమురా ॥ శ్రీ ॥

11 స్వల్ప విషయములకై కోపించకు
స్వస్థానంబును మరువకురా
స్వతంత్ర్యముగ పనులన్నియు చేయుచు
స్వలాభమ్ముల గ్రహించుమురా ॥ శ్రీ ॥

12 ఆనందామృత భాండమునీయొక
ఆత్మలోన దాగున్నదిరా
అదిదెలియక యెందెందు తిరిగిన
అలసట జెంది తపింతువురా ॥ శ్రీ ॥

13 సర్వప్రాణుల దాగిన దేవుని
సందర్శించుచు మెలగుమురా
సర్వ మందిరములలో దేవునిగని
సమ భావముతో బ్రతుకుమురా ॥ శ్రీ ॥

14 భోగ విలాసుడవై కోరికతో
యోగాభ్యాస మొనర్చకురా
రోగాలెదురై రోదన గలుగును
త్యాగముతో యత్నించుమురా ॥ శ్రీ ॥

15 ఆశపడినచో పాపమురాదు
అధికాశయె నిను ముంచునురా
వాసిగ భగవద్ధ్యాన మొనర్చుచు
వైరాగ్యముతో మెలగుమురా ॥ శ్రీ ॥

16 ఆకలి దప్పుల సహించుకొనియెడి
అలవాటు లభ్యసించుమురా
ఏకాలంబెటు రానున్నదోయని
చీకాకు జెందుచు నుండకురా ॥ శ్రీ ॥

17 దాన ధర్మములు చేయని చేతుల
దారిద్ర్యము నివసించునురా
పూనిదానములు చేయుచునుండిన
పుణ్యలక్ష్మి వెలుగొందునురా ॥ శ్రీ ॥

18 వర్తమాన జీవనమును మృదువుగా
వశపరుచుకొనుచు నుండుమురా
వ్యర్థమురా పునర్జన్మ విచారము
అర్థమెరిగి చనుచుండుమురా ॥ శ్రీ ॥

19 తెక్కలేని దేవుళ్ళకు మ్రొక్కిన
నిక్కముగా గురి నిలువదురా
చక్కనైన నీ హృదిమందిరము
ఒక్కదేవునికే యొసగుమురా ॥ శ్రీ ॥

20 మనసేకాగ్రత కలుగకున్నచో
మరల మరల యత్నించుమురా
అనువుగ ఈశ్వరానుగ్రహమునకు
అతి శ్రద్ధను వహించుమురా ॥ శ్రీ ॥

21 వాక్కు చేత కీర్తన మొనర్చిన
వశమై మనస్సు నిలుచునురా
వాసిగ రూపము దర్శనమైన
వచ్చి చేరునిల మోక్షమురా ॥ శ్రీ ॥

22 సర్వస్వము భగవానుని కొసగి
శాంత చిత్తమున నుండుమురా
సర్వము నీవాడైన ఈశ్వరుడు
సదానీతోనె వసించురా ॥ శ్రీ ॥

23 ఇరువది నాలుగు గంటల స్మరణ
విడువక చేయుచు నుండుమురా
ధరలో నిను కడతేర్చెడిస్మరణే
వరమైయున్నది తెలియుమురా ॥ శ్రీ ॥

24 విరక్తి కలిగిన మనస్సునిరతము
విభుని కొరకు తపియించునురా
సరగున నీయొక ప్రభువెవరోయని
స్మరణచేత గుర్తెరుగుమురా ॥ శ్రీ ॥

25 మహానుభావుల సేవలొనర్చిన
మాయా వాసన నశించురా
ఇహమున వాసనలన్నితొలంగిన
ఈశుడు కటాక్ష మిచ్చునురా ॥ శ్రీ ॥

26 ముప్పది రెండు లక్షల జపమును
తప్పక చేయుచునుండుమురా
అప్పుడె శీతల వ్రీతయు మాని
ఆరాధ్యుడవై యుండువురా ॥ శ్రీ ॥

27 భక్తి యనెడి పుష్పము వికసించిన
భగవానుండు దయించునురా
ముక్తిని ప్రేమగ నీ కొసగినచో
ముదమున విముక్తుడగుదువురా ॥ శ్రీ ॥

28 సత్సంగము నీ వొనరించినచో
శాంతిని గలిగి సుఖింతువురా
సదాచారుల స్నేహము జేసిన
సంశయములు విడిపోవునురా ॥ శ్రీ ॥

29 అన్ని రకంబుల సుఖములుండినను
ఆత్మవిమర్శన మరువకురా
ఎన్నాళ్ళకైన యముడేతెంచి
వెంట దీసుకొని పోవునురా ॥ శ్రీ ॥

30 త్రికాల సంధ్యలొనర్చుచుండిన
అకాల మృత్యువు లంటవురా
సకాలమున నీశ్వరుడెదురైతే
సహకరించునని నమ్మమురా ॥ శ్రీ ॥

31 అవసాన సమయమాసన్నమైన
అధైర్యమున చింతించకురా
అంతట నిండిన ఆది దేవుడే
ఆధారంబని నమ్మమురా ॥ శ్రీ ॥

32 అనేక జన్మల భోగ వాసనలు
ఆజన్మాంతర ముండునురా
అందుకె అవిరళ ధ్యాన మొనర్చిన
అవి ఎన్నడు నిన్నంటవురా ॥ శ్రీ ॥

33 మనసు చెప్పినది ఆచరించితే
ఎనలేని బాధ గలుగునురా
అనువుగ బుద్ధిగ మెలగుచున్నచో
అల వైకుంఠము దొరుకునురా ॥ శ్రీ ॥

34 నల్లని కాలుని పిలుపునకు ముందు
తెల్ల వెంట్రుకలు వచ్చునురా
వెళ్ళి పోయెడి పిలుపు వచ్చెనని
యుల్లములో భావించుమురా ॥ శ్రీ ॥

35 భోగములందే తృప్తి దొరుకునని
సాగి సాగి తిరుగాడకురా
త్యాగగుణములో తృప్తియున్నది
తనువస్థిరమని ఎంచుమురా ॥ శ్రీ ॥

36 అష్టైశ్వర్యములమరియుండిన
అవనిలోన సుఖ ముండదురా
ఆత్మ దర్శనంబైన క్షణములో
ఆనందము లభియించునురా ॥ శ్రీ ॥

37 ఇది అది అనక కోరికలన్నియు
ఈశ్వరార్పణము సేయుమురా
ఇహపర సుఖములు కావాలంటే
ఈర్ష్యసూయలు విడువుమురా ॥ శ్రీ ॥

38 గోవుల మధ్యన కృష్ణుడున్నడని
గోప్యంబెరుగుచునుండుమురా
పావనమౌ గోపాలుని మదిలో
ప్రార్థన చేసి తలించుమురా ॥ శ్రీ ॥

39 ఈశ్వర దీవనలందాలంటె
ఎప్పుడు ధ్యానమొనర్చుమురా
నీకిష్టంబౌ నీ దైవమునకు
నిత్యము పూజలు సేయుమురా ॥ శ్రీ ॥

30 ఇతరుల తగవులలో నీవిలికిన
ఇబ్బందులె ఎదురౌ గదరా
మతిమంతుడవై మాయతొలంగెడి
మార్గము కనుగును చుండుమురా ॥ శ్రీ ॥

41 మరువబోకు మిక మరణ సమయమున
మాధవా! అనుచు పిలువుమురా
సరగున నీ దరిజేరియుండి తా
సాయుజ్యము నందించునురా ॥ శ్రీ ॥

42 దయాగుణ సంపద స్వర్గసీమ, ని
ర్దయ నరకంబై యున్నదిరా
వయసులోననున్నపుడె దుర్గుణాల్
వదలి సుబుద్ధిగ మెదలుమురా ॥ శ్రీ ॥

43 దేవుడెక్కడో నున్నాడనుచును
దేవులాడి తిరుగాడకురా
జీవుని కలిసి దేవుడుండెనని
నీవు నిజమ్మును దెలియుమురా ॥ శ్రీ ॥

44 మోక్షము పరలోకాల దాగెనని
వీక్షించుచు నాశించకురా
మోహములన్ని విడిచి పెట్టిన
మోక్షము నీదై యుండునురా ॥ శ్రీ ॥

45 వృద్ధప్యంబనే కాలుడు నీపై
యుద్ధమునకు ఏతెంచునురా
వద్దురా! ఓటమి అంగీకరించి
వాసు దేవుని మరువకురా ॥ శ్రీ ॥

46 ఎక్కువ కాలము బ్రతకాలనుచు
ఏ విచారమును చేయకురా
తక్కువ బ్రతికి చావాలంటు
తప్పు విచారము సలుపకురా ॥ శ్రీ ॥

47 అవిశ్వాసమున చరించుచుండిన
అధోగతి పాలగుదువురా
ఆత్మవిశ్వాసమున్నట్టులైతే
అభివృద్ధిని సాధింతువురా ॥ శ్రీ ॥

48 సూర్యోదయమ్ముతో నీ మనస్సు
స్థిర సంకల్ప మొనర్చుమురా
సర్వజీవులను సమముగ జూచే
సద్బుద్ధిని మది పెంచుమురా ॥ శ్రీ ॥

49 నిర్వికారుడైనట్టి దైవమును
నిరతము ధ్యాన మొనర్చుమురా
సర్వ్వము ఆత్మ స్వరూపము తెలిసి
సత్పురుషుల సేవించుమురా ॥ శ్రీ ॥

50 రాగ ద్వేషపు వలలో జిక్కియు
రోదనలకు గురి గాకుమురా
రాత్రింబవల్లు హరినామామృత
రసపానమునే గోలుమురా ॥ శ్రీ ॥

51 వికసిత వదనుడవై ప్రసన్నముగ
విశ్వాసముతో నుండుమురా
విడువక ధ్యాన మొనర్చుచు నిరతము
విజ్ఞానముతో బ్రతుకుమురా ॥ శ్రీ ॥

52 పలు విఘాత్రముల జగతిని జూచి
పారిపోయి దు ఖించకురా
ప్రయత్న శీలుడవై పని చేసిన
ఫలితమబ్బి సుఖపడుదువురా ॥ శ్రీ ॥

53 సంసారము భవసాగరమగుచు
చతికిలబడి కూర్చుండకురా
సతతము సాధన సంపత్తులతో
సదా స్మరణ యే మారకురా ॥ శ్రీ ॥

54 ఇతరుల పాపములను ప్రకటించకు
ఈర్ష్యాద్వేషము లెందుకురా
మతిమంతుడవై స్నేహశీలివై
మంచి మార్గమున నడువుమురా ॥ శ్రీ ॥

55 సాధుసంతుల పాదసేవచే
సమస్త దు ఖాల్ నశించురా
సదాచారమున బ్రహ్మచర్యము
సలిపిన వాడు సుఖించునురా ॥ శ్రీ ॥

56 మహా పురుషుల శరణు పొందియు
ఇహాములోన కడతేరుమురా
అహంకారమును విసర్జించితే
ఆనందము బ్రహ్మంబగురా ॥ శ్రీ ॥

57 ఏకాగ్రతతో సంపదలన్నియు
ఏతెంచు ననుచు నమ్మమురా
నీకేదవసరమైనదో నిత్యము
రాక మానదని తెలియుమురా ॥ శ్రీ ॥

58 అమృతధార లభించువరకు నీ
వవిరళముగ కృషి సలుపుమురా
అమూల్యమైన ఆత్మను కనుగొని
అసంతృప్తి విడనాడుమురా ॥ శ్రీ ॥

59 రమ్యమైన ఈ మానవజన్మపు
రహస్యమును గుర్తెరుగుమురా
సౌమ్యము తోడుత దేవ దేవుని
సన్నుతి జేసి తరించుమురా ॥ శ్రీ ॥

60 సర్వకాల సర్వావస్థలందున
సదా స్మరణ విడనాడకురా
సత్సాంగత్యముతో చరించుచు
సాత్త్విక గుణమున నడుపుమురా ॥ శ్రీ ॥

సత్కర్మల నొనరించు చునిరతము
సద్భక్తుడవై యుండుమురా
సమాజమునకు హితమొసంగుటకు
సాహసంబుతో చరించరా ॥ శ్రీ ॥

భగవంతునికి శరణమొనర్చిన
బాధలెప్పుడు నిన్నంటవురా
భవబంధమ్ములు వీడిపోవును
బ్రహ్మ జ్ఞానము లభించురా ॥ శ్రీ ॥

ప్రతి దినముదయము లేచుసమయమున
పరమాత్మను ప్రార్థించుమురా
ప్రతిదినమున నిద్రించునప్పుడు
పరమేశ్వరుని మరువకురా ॥ శ్రీ ॥

సత్యంబు ధర్మము శాంతి ప్రేమలు
ఉత్తమ గుణములు తెలియుమురా
ఉత్తమ గుణమే దైవంబనుచు
ఉల్లంబున భావించుమురా ॥ శ్రీ ॥

ధర్మశౌచ దయ ప్రేమగుణాలు
దైవ పాదములు తెలియుమురా
దయాది గుణంబులలో చరించిన
దైవరూపుడవు నీవేరా ॥ శ్రీ ॥

మధురాతి మధురంబైన సత్యపు
మహా స్వరూపము కనుగొనవేర
మధురమె సత్యము మధురమె దైవము
మధురమ్మననుభవించుమురా ॥ శ్రీ ॥

67 తరచి తరచి యోచించినప్పుడే
తత్వ విచారము కలుగునురా
తత్వముతోనే బోధపడునది
ఆత్మ సత్యమని ఎరుగుమురా ॥ శ్రీ ॥

68 సత్యరూపుడు సర్వేశ్వరుడు
సత్యవంతులకె చిక్కునురా
అత్యంత ప్రీతినొనరించుచునీ
కాత్మ దర్శనాలాసగునురా ॥ శ్రీ ॥

69 నిత్య కర్మలను సత్యము కొరకె
నీ కల్పిత మొనరించుమురా
సత్యము కంకితమై బ్రతికినచో
సార్థకమ్ము నీ జన్మమురా ॥ శ్రీ ॥

70 సత్యముకెన్నడు చావుజనించదు
సత్యవ్రతముతో నడువుమురా
సమాజమందున సత్యవంతునకు
సాటెవ్వరు లేకుందురురా ॥ శ్రీ ॥

71 జన్మజన్మలకు స్థానమైనది
జగతియందు మది తెలయుమురా
గమ్యము దైవము గలిగిన దనుచు
గమనించుచు చరియించుమురా ॥ శ్రీ ॥

72 అనిత్యమైనటువంటి జగతిపై
ఆశ విడచి జీవించుమురా
ఆధారము నీకున్న దేవుని
ఆరాధన గావించుమురా ॥ శ్రీ ॥

73 దయగల హృదయమె దైవమందిరము
దయచూపించుచు మెలగుమురా
దయకు దాసుడై దైవమున్నదని
దైవారాధన మరువకురా ॥ శ్రీ ॥

74 అన్నిరకంబుల ప్రేమకు మించి
ఆత్మ ప్రేమ ఒకటున్నదిరా
ఆత్మ పరమాత్మ ప్రేమమయమని
ఆంతర్యమ్ము గ్రహించుమురా ॥ శ్రీ ॥

75 సిరిగలిగిన నాడందరు నీ యొక్క
దరిని జేరి నిను గొలుతురురా
సిరితొలగిన రాబందులగుదురు
పరులటంచుమది నమ్ముమురా ॥ శ్రీ ॥

76 ప్రేమను మించిన దైవములేదు
ప్రేమ కొరకు జీవించుమురా
ప్రేమయె ఆటలు పాటలు తలపులు
ప్రేమ మయము ప్రేమించుమురా ॥ శ్రీ ॥

77 అంతశ్శుద్ధి గలిగి దే[illegible]
ఆరాధించుట మంచిదిర
చింతలుడుగు దైవానుగ్రహమున
చిదానందము లభించునురా ॥ శ్రీ ॥

78 ఫలాపేక్ష రహితుడవైయుండి
పరమాత్మను గొనియాడుమురా
ఫలితములన్ని ప్రసాదించి నీ
పాలిట దేవుడు బ్రోచునురా ॥ శ్రీ ॥

79 మంచి పనులనొనరించువారికి
వంచన లెదురగుచుండునురా
కొంచెపు పనులొనరించువారికి
కొలిచెడి జనులుందురు గదరా

80 ఫలములు గల వృక్షములకెప్పుడు
తలబడి దెబ్బలు తగులునురా
తెలివిగ బ్రతికే వారి కెల్లప్పుడు
గలుగుచుండు [illegible] ॥ శ్రీ ॥

81 భగవంతునిపై భారము వేసిన
భయమెన్నడు నిన్నంటదురా
భగవంతుడె నీ తోడైయుండిన
బ్రతుకు బంగారమగు గదరా ॥ శ్రీ ॥

82 సాధనచే దేహములో దేవుని
సాక్షాత్కారము పొందుమురా
శాంతి సత్త్వగుణ సద్గుణాలతో
సాధించని దేమున్నదిరా ॥ శ్రీ ॥

83 పాలలో వెన్న ఉన్నట్లు నీలో
పరమాత్ముడు దాగెను గదరా
మేలగు నువ్వులలోన నూనెవలె
మేల్కొని దైవంబున్నదిరా ॥ శ్రీ ॥

84 సదా దేవుని సన్నిధానమున
సాకులు చెప[illegible]ండకురా
సాధన చేసి దే[illegible]కనుగొని
శాంతి కాంతిలో [illegible]

85 కల్మష రహితంబైన హృదయమున
కమలాక్షుడు నివసించునురా
కర్త కర్మ క్రియ భోక్త అతడేయని
కలకాలము భావించుమురా ॥ శ్రీ ॥

86 భగవద్భక్తి యనెడి జలముతో
బాహ్య శుద్ధి గావించుమురా
అగణితముగ ధ్యానమనెడి పాత్రతో
అంతశ్శుద్ధి గావించుమురా ॥ శ్రీ ॥

87 అజ్ఞానము నిన్నావహించిన
ఆత్మ తేజమిక నశించురా
ప్రజ్ఞా వంతుడవై నిరంతరము
బ్రహ్మభావమును మరువకురా ॥ శ్రీ ॥

88 నేనంటే మేను కాదు మేనులో
నేను నేననేది తెలియుమురా
నేను తెలిసినను నీవు జ్ఞానివే
నేను నీకు తోడుండునురా ॥ శ్రీ ॥

89 సర్వేశ్వరునకు స్థితప్రజ్ఞుండే
సన్నిహితుండై యుండునురా
సర్వ వేళ దైవమునకత్యంత
సత్కృషి నీవొనరించుమురా ॥ శ్రీ ॥

90 స్వధర్మ మెంతటి నీచమ్మైనను
స్వానుభవమును గ్రహించుమురా
సద్గతి మార్గము స్వధర్మపాలన
సర్వేశ్వరుడే యనుకొనరా ॥ శ్రీ ॥

91 ...ంద్రియే కలభ్రియన
...నక కరి చరింగుమురా
...వనస్త్రైకరి ...నలబ్ధియే
జీవన్ముక్తియే తెలియుమురా ॥ శ్రీ ॥

92 ...త్వరా ...ప్యములకాశించితె
భవ బంధములలో పడుదువురా
భావ సౌందర్యముల వాంఛించిన
భగవంతుని వీవగుదువురా ॥ శ్రీ ॥

93 తినుటకొరకె జీవించగలిగిన
మనిషి రాక్షసుండను కొనరా
మనుభవగా బ్రతుకుటకై తినువాడే
ఆత్మ యోగియని తెలియుమురా ॥ శ్రీ ॥

94 ధనసంపాదనకై పనిచేసే
మనిషి అజ్ఞాని యనుకొనరా
జ్ఞాన సంపదకు పాటుపడినచో
జ్ఞాని సుజ్ఞాని యనుకొనరా ॥ శ్రీ ॥

95 ఏనాడి తరుల ...ంచునడో
ఈనాటి బాధలుండెనురా
ఈనాడి తరుల సుఖ పెట్టినచో
ఏనాడో సుఖ పడుదువురా ॥ శ్రీ ॥

96 పరులు నీకు నపకారము చేసిన
మరచిపోయి చనుచుండుమురా
పరులకు నీవుపకార మొనర్చిన
ప్రతిఫలమ్ము నాశించకురా ॥ శ్రీ ॥

మర్యాద చప్ప నడువవచును ముల ముత్తాదులు ల ఎక్కు ఘు॥

97 పరులలోన తప్పులువెదకాడెడి
పాడు బుద్ధి నీకెందుకురా
ఇరవుగ నీలో నున్నతప్పులే
సరి చేసుకొనుచు బ్రతుకుమురా ॥ శ్రీ ॥

98 శాంతము శీలము త్యాగగుణాలతో
సదాశివుని కనుచుండుమురా
చాలగ కృషి యొనరించినగాని
బాలముకుందుడు దొరకడురా ॥ శ్రీ ॥

99 వాసన లన్నియు వదలినతోడనె
వైరాగ్యము జనియించునురా
వైరాగ్యమనెడి ఖడ్గముపట్టిన
వానికి మోక్షము సులభమురా ॥ శ్రీ ॥

100 ఎవరికి వారే యమునా తీరని
ఎళ్ళ వేల భావించుమురా
భువిలో మోహముజయించగలిగితే
బుధ వరుండవై యుందువురా ॥ శ్రీ ॥

101 ఈర్ష్యాసూయలె అశాంతినిలయము
ఇబ్బందులు కలిగించునురా
ఆర్ష్య విజ్ఞానమార్జించినచో
ఆత్మబోధ గోచరమగుర ॥ శ్రీ ।

102 అలలు తప్పవు సముద్రమందున
ఆలోచన గావించుమురా
ఇలలో సుఖ దుఃఖములు తప్పవు
కలసి మెలసి జీవించుమురా ॥ శ్రీ ॥

103 ఘోరమైన సంసారమున బడి
గోవిందుని [illegible] మరవకురా
పారమార్థికమె శ్రేష్ఠమైనది
పరమాత్మను ప్రణమిల్లుమురా ॥ శ్రీ ॥

104 ధనకనక వస్తు వాహనంబులకు
దాసుడవై జీవించకురా
మనకు శాశ్వతుండగు భగవంతుడె
మహాభాగ్యమని కోరుమురా ॥ శ్రీ ॥

105 ఆలుబిడ్డలకు పరితపించిన
అధోగతి పొందుదువురా
ఆత్మ కొరకు జీవితమర్పించిన
అనంతసుఖములు అలవడురా ॥ శ్రీ ॥

106 మూడు నాళ్ళ ముచ్చట జీవితము
ముక్తి కొరకు తపియించుమురా
తోడుగ భగవద్ధ్యాన మార్గమున
వీడక చరించు చుండుమురా ॥ శ్రీ ॥

107 వచ్చేటప్పుడే దియుదెచ్చితివి
వదలునపుడు వెతలెందుకురా
మచ్చికతో నీ జన్మకు కారణ
మహాత్మ్యమేమో కనుగొనరా ॥ శ్రీ ॥

108 నీవెవండవో తెలిసి కొనుటకై
నీకీ జన్మము వచ్చెనురా
పావనమైనది పరమపదమునే
ప్రార్థన చేయుచు బ్రతుకుమురా ॥ శ్రీ ॥

109 క్షణిక సుఖము కాశించి జీవితము
చెరసాలలో బడనీయకురా
కని విని యెరుగని పరమపదముతో
కాంక్ష గలిగి జీవించుమురా ॥ శ్రీ ॥

110 అందరు పెడితే తినియెడివాడే
ఆపదలకు నెవరుండరురా
బాంధవుడగు భగవంతుని వేడి
బాధ విముక్తి చెందుమురా ॥ శ్రీ ॥

111 సముద్ర మందున ఓడనుచూచి
సంసారమ్మును నడుపుమురా
సది భక్తియను ఓడలనిలిచి
సాగి దరి గనుచుండుమురా ॥ శ్రీ ॥

112 బాధ్యతలున్నవి అనుకోవడమే
బంధములో బడుచుందువురా
బాధ్యతలను దేవునిపై వేసిన
భాగ్యవంతుడగు చుందువురా ॥ శ్రీ ॥

113 చితిచచ్చిన మనిషిని దహించును
మతి ఆలోచన సేయుమురా
చింతయు బ్రతికిన మనిషిని చంపును
చిదానందమున నడుపుమురా ॥ శ్రీ ॥

114 మానవ శరీర మెముకలు మాంసము
మల మూత్రాదుల కొంపయురా
పూని అశాశ్వతమైన తనువుపై
లేని పోని భ్రమలెందుకురా ॥ శ్రీ ॥

అతి ... సేము ... పడిపోకు! మితి భాగ్యమును విడబోకు!!

115 పాంచ భౌతికంబైన దేహమిది
పంచ భూతముల గలియునురా
ఎంచి చూడ వ్యామోహము వదలి
ఏలెడి దేవుని వెదకుమురా || శ్రీ ||

116 ధనవంతుడైన ఆశ గలిగిన
దరిద్రుడని భావించుమురా
దరిద్రుడైనను తృప్తి గలిగిన
ధనవంతుండని ఎంచుమురా || శ్రీ ||

117 సోమరితనమె చూడ పురుగుతో
సమానమైనది తెలియుమురా
సోహమనే తత్త్వముతో నడిచిన
సోమ శేఖరుడవౌదువురా || శ్రీ ||

118 అహంకారమే ఆనందానికి
అడ్డుగోడయని తెలియుమురా
అహంకారమును విసర్జించితే
ఆత్మ దర్శనము కలుగునురా || శ్రీ ||

119 ఆత్మీయతతో ఎదుగాలంటే
అన్యోయంబెదురించుమురా
కీర్తి ప్రతిష్ఠలు కలగాలంటె
కీడు నెంచక చరించుమురా || శ్రీ ||

120 సర్వవేళ రక్షణ కలిగించే
శాంతి ఆయుధంబొకటేరా
మర్యాద గలిగి దుర్గుణాలను
మానుటకై యత్నించుమురా || శ్రీ ||

21 శరీరమందు పటుత్వము తగ్గిన
స్త్రీ వ్యామోహించెందుకురా
శవమై పోవుట దగ్గరున్నది
శివుని స్మరించుచు నుండుమురా ॥ శ్రీ ॥

22 సుఖ శాంతులు నీ ముందు నున్నవని
తికమకపడి తిరుగాడకురా
సకలము నీలో దాగి యున్నది
సాధన చేసి గ్రహించుమురా ॥ శ్రీ ॥

23 వినయము లేనటువంటి విద్యలు
విలీన మ్మునికుడ ఎంచుమురా
అనుభవము లేని పాండిత్యమ్ము
అగౌరవంబును దెచ్చునురా ॥ శ్రీ ॥

24 కోరికలన్ని తీరాలంటే
కోరకుండుటయే మంచిదిరా
కోరుకున్నదో ప్రశాంతి దొరుకును
కోట్ల సుఖాలోన గూడునురా ॥ శ్రీ ॥

25 నిస్సంకల్పము నిర్గుణత్వము
నిత్యానందము గలుగునురా
ఈశుని గొలుచుచునున్నయెడలనీ
కిహపరసుఖముల నిచ్చునురా ॥ శ్రీ ॥

26 అధికాదాయము పెరిగిన కొలది
అలజడులేర్పడు చుండునురా
మదికానందము కావాలంటే
అదుపుతోడ చరియించుమురా ॥ శ్రీ ॥

127 కామము వదలక రాముని దలిచిన
కలుగదు సౌఖ్యము తెలియుమురా
ఈ మహి బూడిద పన్నీరువోలె
ఇహపరముల చెడుచుందువురా ॥ శ్రీ ॥

128 ఆచరణంబులు అనుష్ఠానములు
ఆత్మ దర్శనంబొసగునురా
ఆచరణము లేనట్టి ప్రచారము
అపమానంబొనరించునురా ॥ శ్రీ ॥

129 అనుమానము పెనుభూతమ్మైనది
మనో నిగ్రహమొనర్చుమురా
తనువస్థిరమ్మైనది భగవంతుని
తత్త్వము కనుగొనుచుండుమురా ॥ శ్రీ ॥

130 సంశయాత్మకు శాంతి లభించదు
సాధనాదులను విడువకురా
సాధన చేసి సంశయముడిగిన
సర్వేశ్వరుడే కనబడురా ॥ శ్రీ ॥

131 భక్తి లేని ఏ కార్యము చేసిన
బాధలు ఎదురగుచుండునురా
భాండ శుద్ధి లేనట్టి పాకము
బహు వికారములు గలుగునురా ॥ శ్రీ ॥

132 అతి మూర్ఖత్వంబనర్థాలకు
ఆది మూలమ్మై యున్నదిరా
క్షితిలో ముక్తి లభించాలంటే
మతి చలియించక యుండుమురా ॥ శ్రీ ॥

133 మంచి చెడుల సమ్మేళనయనుచు
మానవ జన్మ గ్రహించుమురా
ఎంచి చూడ సంఘర్షణమనియో
ఎంచి నడిచిన ధన్యమురా ॥ శ్రీ ॥

134 నిదానమనునది జీవన జ్యోతికి
ప్రధానమైనది తెలియుమురా
వ్యధలను దీర్చెడి ఈశుని నమ్మక
వృథా బ్రతుకు నీకెందుకురా ॥ శ్రీ ॥

135 మాతృభావమున మగువలజూచిన
మతో మనిషి వీవగుదువురా
మానసమున కామముతో జూచిన
మతో పాపములు గలుగునురా ॥ శ్రీ ॥

136 చింతలన్నిటిని వదలి సద్గురుని
చెంత జేరి ధ్యానించుమురా
ఎంతో సుఖమయమైన ఆత్మనీ
అంతరంగమున కనుగొనరా ॥ శ్రీ ॥

137 ఏకాగ్రత సాధించగలిగితే
నీకసాధ్యమేమున్నదిరా
ఏకాగ్రత వెయ్యేనుగుల బలమై
నీకు మేలు గలిగించునురా ॥ శ్రీ ॥

138 సృష్టిని మార్చుటకై యత్నించకు
దృష్టి మార్చుకొనుచుండుమురా
సృష్టి దృష్టితో ముడిపడియున్నది
సృష్టి కర్తనే కనుగొనరా ॥ శ్రీ ॥

రహస్యాలబులతో బ్రతుకకుము! రంకు లాడితో తిరుగకుము!!

139 వాదన భావము మనసున నిలిపి
బాధపడే బ్రతుకెందుకురా
భేదములన్నియు తొలగజేయునది
వేద విద్యలను తెలియుమురా ॥ శ్రీ ॥

140 సర్వజనులను సమముగ జూచిన
శాస్త్ర జ్ఞానమనబడుగదరా
సర్వవేళల శాస్త్ర జ్ఞానమున
సాగుచుండి కడ తేరుమురా ॥ శ్రీ ॥

141 బ్రాహ్మణుండవై యుండాలంటె
భ్రమలు విడిచి జీవించుమురా
బ్రాహ్మణుడే జగమంత బ్రహ్మమని
భావనగలిగి చరించుమురా ॥ శ్రీ ॥

142 సర్వజనాళికి సమానమైనది
శాస్త్రబోధలని తెలియుమురా
గర్వంబనియెడి గుణముతొలగితే
సర్వేశుడు నిను బ్రోచునురా ॥ శ్రీ ॥

143 బురదలోన పాదాలు దిగబడిన
బుద్ధిచపల మొనరించకురా
ఇరవుగ శిరమును ఆకాశమున
స్థిరబుద్ధితోడ నిలుపుమురా ॥ శ్రీ ॥

144 శివునివలె కష్టాల విషాన్ని
చిత్తములో స్థిరపరుచుమురా
సవినయముగ ఆనందామృతమును
సమాజానికి నొసగుమురా ॥ శ్రీ ॥

శాస్త్ర సంపదల కాపాడు! సమయోచితముగ వాడుకోవాలి!!

145 దేవాలయమున దేవుని కొరకై
దేదీప్యముతో దిరుగుమురా ।
పావన మౌ పసిపాపల నవ్వుల
పరంధాముడుండెనుగదరా ॥ శ్రీ ॥

146 బాధలలో కన్నీటి బొట్లలో
భగవానుండిమిడున్నడురా
హృదయము లోపల నవ్వుచునున్న
మధుసూదనుని కనుగొనరా ॥ శ్రీ ॥

147 కొండ కోనలల దేవుడున్నడని
మెండుగ దిరుగుచు చెడకుమురా
గుండె లోపల నిండుగ దాగెను
గుర్తు పట్టుకొని నడువుమురా ॥ శ్రీ ॥

148 జీవితమనియెడి "సర్కసు"లోన
జంతువులుండి చరించునురా
కావరమున నీమనసు కోతియై
త్రోవ చెడ గొట్టు చున్నదిరా ॥ శ్రీ ॥

149 ప్రపంచ గీతాన్నాలాపించి
పరమాత్మస్తుతిగ పాడుమురా
విపంచి మాధుర్యమున గ్రహించి
విభుడనె దేవుని గూడుమురా ॥ శ్రీ ॥

150 హృదయములోని తుఫానులు రేగిన
మది వివేకమును ముంచునురా
సదమలముగ నీ మనసేకాగ్రత
సలుపుచు సాధన చేయుమురా ॥ శ్రీ ॥

151 అనేక శాస్త్రాల్ చదువుచు మూర్ఖుడు
పెనవేసుక వల్లించునురా
అనుష్టించడము వివేకవంతున
కధికారంబున్నది గనరా ॥ శ్రీ ॥

152 అంతరంగమున శాంతి లభించిన
చింతలెప్పుడు నిన్నంటవురా
మంతనంబున ప్రశాంతతగలిగిన
మానవ జన్మము ధన్యమురా ॥ శ్రీ ॥

153 పుష్పములాంటిది వేదాంతమ్ము
పూర్ణముగా గమనించుమురా
విశ్వాసముతో తుమ్మెదవీవై
విడువక గ్రహించు చుండుమురా ॥ శ్రీ ॥

154 దుఃఖాల కలిన చీకటి లోపల
దేవుని దయకై వేడుమురా
సుఖాల వెల్లులలో చరించుటకు
సోమ శేఖరుని గొలువుమురా ॥ శ్రీ ॥

155 గుండె లోపల నిండిన దేవుని
గుణం మూర్తిత్రయమ్మాదు తెలియుటకురా
[illegible] ఆ పరమాత్ముని
ఆట పాటలతో చూడుమురా ॥ శ్రీ ॥

156 ముసలి తనమున్ తలపై పూసిన
మగువల భ్రాంతిని విడువవురా
విసపు గుండెలో యౌవన జ్వాలల
మసి పూసుక చరియించకురా ॥ శ్రీ ॥

157 వింతగ నీదు వయస్సు క్రమముగ
ఎంతో తరుగుచునున్నదిరా
చింతన వల్ల వివేకము కలిగిన
చిక్కులన్ని విడిపోవునురా ॥ శ్రీ ॥

158 పేద మానవుడు వాదన చేయక
సీదా సాదగ బ్రతుకునురా
సాధకుడున్నత భావంబులతో
మోదముతో జీవించునురా ॥ శ్రీ ॥

159 తల మీద జుట్టు గలిగి యున్నచో
ఇలలో అందెన్నిచ్చునురా
తలలోని జ్ఞానముదయించినచో
తనకు గొప్పతన మెసగునురా ॥ శ్రీ ॥

160 అల్పునికైనను అధమునికైనను
ఆత్మజ్ఞానము కావలెర
తలపుల బ్రహ్మ జ్ఞానమున్నచో
మలుపు తిలిగి సుఖ పడుదువురా ॥ శ్రీ ॥

161 అమాంతముగ కష్టాలెదురైనను
హిమాలయముగ నిలబడురా
అమాయకుల కష్టాలకు నీవొక
ఆత్మ బంధువై యుండుమురా ॥ శ్రీ ॥

162 అక్షరాలమయమైనది జగత్తు
అభ్యాసము గావించుమురా
అక్షరరూపుని వెదకి పట్టుటకు
తక్షణమే కృషి సల్పుమురా ॥ శ్రీ ॥

163 తల్లి గర్భమున వచ్చిన దేహము
తరలి స్మశానము చేరునురా
మెల్లగ వెనకకు తిరిగిన మనస్సు
వెల్లి మూలము గ్రహించునురా ॥ శ్రీ ॥

164 ప్రాణజ్యోతి ఎప్పుడో ఒకరోజు
పడిపోయి ఆరి పోవునురా
జ్ఞాన జ్యోతితో స్వేచ్ఛ విహారము
గలిగి పరమ సుఖ మందుమురా ॥ శ్రీ ॥

165 నీతి దప్పి నీ చేతిని చాపుట
పాతకమని భావించుమురా
దాతవయ్యి నీ చేతిని సతతము
ధరపై నిలుపుట మంచిదిరా ॥ శ్రీ ॥

166 మనస్సు మౌనము వహించినప్పుడే
మాధవు పలుకులు వినబడురా
జ్ఞాన దీపికతో కర్మ మార్గమును
పూని నడచుచు మెలంగుమురా ॥ శ్రీ ॥

167 ఆస్తిపాస్తి భౌతిక సంపదలు
ఆయాసాలొనరించునురా
ఆధ్యాత్మిక సంపద కూర్చుంటే
అనుభవించుచు తరించుమురా ॥ శ్రీ ॥

168 పెద్ద పెద్ద కార్యములొనరించి
పేరు కీర్తి నాశించకురా
శుద్ధమైన పరమాత్మను కనుగొని
బుద్ధుడవై జీవించుమురా ॥ శ్రీ ॥

169 బండి చక్రాల సమానమ్మైనది
బాహ్యజీవితం బనుకొనరా
దండిగ కష్టసుఖాల్ రెండింటిని
నిండు మనసుతో సహించరా ॥ శ్రీ ॥

170 మహావీరుడు కబీరు నానకు
మహానుభావుల తెలియుమురా
ఇహమునందు పరమాత్ముని మదిలో
ఎల్లవేళ ధ్యానించుమురా ॥ శ్రీ ॥

171 క్షణికాలమ్మైన శివజీ వైక్యము
చేసు కొనుచునుసుఖించుమురా
అనువుగ పరమాత్మునిరంతరము
పెన వేసుక జీవించుమురా ॥ శ్రీ ॥

172 భాగ్యవిదాతవు నీవేయనుచు
భావన కలిగి చలించుమురా
భగవద్ధ్యాన మహాత్మ్యము కలిగి
బ్రహ్మానందము పొందుమురా ॥ శ్రీ ॥

173 మేలుకొలుపుము నీలో శక్తిని
మోక్షమునకు మళ్లించుమురా
కాలుడు నీదరి చేరకుండుటకు
గట్టి ప్రయత్నము చేయుమురా ॥ శ్రీ ॥

174 శివరూపమే చైతన్యవంతమ్మై
చిత్తములో ఇమిడున్నదిరా
భవబంధములకు భయపడకెన్నడు
భావ శుద్ధితో నడువుమురా ॥ శ్రీ ॥

175 వేయిసార్లు అపజయమెదురైనను
వీడక కృషి నొనరించుమురా
పాయక పరమేశ్వరుని ఆజ్ఞతో
పట్టుబట్టి గెలుపొందుమురా ॥ శ్రీ ॥

176 అలలు సముద్రములో గంతులతో
అగుపడుచున్నవి తెలియుమురా
ఆ విధమున నీచిత్తముచేతన
మగుచున్నది భావించుమురా ॥ శ్రీ ॥

177 ఆత్మ సాగరమునందున జేరి
అనంత క్రీడలొనర్చుమురా
అనంతుడే నీ ఆత్మరూపమై
అమరత్వము చూపించునురా ॥ శ్రీ ॥

178 తుచ్ఛమైన ఆకర్షణలకునీ
విచ్ఛ కలిగి చెడి పోకుమురా
స్వచ్ఛమైన సత్పురుషులసేవలు
సల్పిన సుఖము లభించునురా ॥ శ్రీ ॥

179 ఏకాంతమనగ ఏమనుకొనెదవు?
నీ కర్థముగాదిక వినరా
ఏ సంకల్పము లేని చోటనే
ఏకాంతము దాగున్నదిరా ॥ శ్రీ ॥

180 మౌనముగా నుండిన వారందరు
మౌనులటంచు తలంచకురా
మననము నిరతము సల్పుచుండిన
మనిషియె ముని వరుడనుకొనరా ॥ శ్రీ ॥

181 అవిశ్వాసమున చరించుచుండిన
అధోగతి పాలగుదువురా
ఆత్మయందు విశ్వాసమున్నచో
అమృతసిద్ధి లభించునురా ॥ శ్రీ ॥

182 సోమరితనమున బ్రతుకుచున్నచో
పామరుండవై చెడుదువురా
సోఽహం పరతత్త్వములో నడచిన
అహం బ్రహ్మవై యుందువురా ॥ శ్రీ ॥

183 శిలను శిల్పినిగా చేసిన గురువును
దలచుచు ధ్యాన మొనర్చుమురా
తలపై సహస్ర స్థానము తానై
నిలచిన వానిని కనుగొనరా ॥ శ్రీ ॥

184 స్వతంత్రుండవై యున్నాననుచు
వితండ వాదన చేయకురా
మతి వికసించి వివేకము కలిగి
మాన్యుడవై చరియించుమురా ॥ శ్రీ ॥

185 మనస్సు నీ యెడవశమ్మై యుండిన
మహాదేవుడవు నీవేరా
మనసుకు నీవే వశమ్మై పోయిన
మందమతుడవై పోదువురా ॥ శ్రీ ॥

186 ఆధ్యాత్మిక జీవన మారోగ్యము
అలవడునని భావించుమురా
అహంకారమే అనారోగ్యమని
ఆలోచనతో నడువుమురా ॥ శ్రీ ॥

187 కామములోబడి కాలునిసన్నిధి
కదిలి పోవుటయు ఎందుకురా
రాముని కంటె నామమె గొప్పది
రాత్రింబవళ్లు జపించరా ॥ శ్రీ ॥

188 వినయ విధేయతలుండి చరించుచు
విద్యలు పూర్తిగ నేర్వుమురా
అనువుగ వాసన గల పుష్పము వలె
మనిషి బ్రతుకు ధన్యంబగురా ॥ శ్రీ ॥

189 రెండు పెదవులను నిండుగ మూసి
మెండుగ ధ్యానమొనర్చుమురా
గుండెలోన దాగిన భగవానుని
గుర్తుతెచ్చుకొనుచుండుమురా ॥ శ్రీ ॥

190 ఇచ్చిన దానము వచ్చిన బిరుదులు
మచ్చిక తోడుత మరువుమురా
తుచ్ఛమైన గౌరవమర్యాదల
నిచ్ఛ కలిగి జీవించకురా ॥ శ్రీ ॥

191 అనిత్యమైనటు వంటి సుఖాలకు
అలమటించడము ఎందుకురా
ఆత్మసుఖంబే శాశ్వతమనుకొని
అభ్యాసాలను మరువకురా ॥ శ్రీ ॥

192 నవవిధ భక్తుల నాలోచించి
నచ్చిన మార్గము నడువుమురా
భువిలో భక్తియె తలంచు మార్గము
బుద్ధి గలిగి చరియించుమురా ॥ శ్రీ ॥

ప్రేమయే దైవము! భావశుద్ధియే జ్ఞానము!!

193 భ్రాంతిని నిర్మూలము గావించెడి
బ్రహ్మ విద్యయే తెలియుమురా
భ్రాంతియె జన్మకు కారణమైనది
భవ బంధములలో చిక్కకురా ॥ శ్రీ ॥

194 తత్త్వవేత్తలా జ్ఞానుల జేరిన
తరించు మార్గము దొరుకునురా
చిత్తరి మనసును బంధించుచునిక
చిత్తశుద్ధితో బ్రతుకుమురా ॥ శ్రీ ॥

195 సద్గురు కరుణను సంపాదించిన
సాత్త్విక గుణముదయించునురా
సతతము వైరాగ్యైశ్వర్యములతో
సాయుజ్యము లభియించునురా ॥ శ్రీ ॥

196 కోరికలన్నియు జీవితమ్ములో
కొలువు జేరి యున్నవి గనరా
కోరికలుడిగిన సుఖములు వశమై
కూర్మిని పెంపొందించునురా ॥ శ్రీ ॥

197 అగ్నికి కాలని వస్తువేమిటో
ఆలోచించిన దొరుకునురా
అదియె అచలము అదియె అమరము
ఆధారము నీకైనదిరా ॥ శ్రీ ॥

198 కామక్రోధమదమత్సరములతో
కాయమున్నదని తెలియుమురా
నేమముతో భగవద్ధ్యానములో
ప్రేమ కలిగి జీవించుమురా ॥ శ్రీ ॥

199 గురుపదములపై మనసునిలిపిన
క్రూర గుణము లెడ బాయునురా
పర[illegible]గమనెక్కి సామ్రాజ్యముకై
[illegible]ఏక [illegible] నలించుమురా ॥ శ్రీ ॥

200 ఆత్మ గర్భ[illegible] శాస్త్రమైనదని
ఆమ[illegible]శాస్త్ర [illegible]గుంగుమురా
ఆత్మయె సర్వము నిండి యున్నదని
అది తెలిసి కొనుచు నడువుమురా ॥ శ్రీ ॥

201 ఆత్మహత్యతో సమానమైనది
ఆత్మస్తుతి నీకెందుకుర
ఆత్మ పరమాత్మ యొకటేయనుకో
అతిమూర్ఖత్వము వదలుమురా ॥ శ్రీ ॥

202 పాడు భూమి సమమైనది దేహము
ఫలితమీయదని తెలియుమురా
పలితాలొసగెడివాసుదేవుని
ప్రార్థనాదులను మరువకురా ॥ శ్రీ ॥

203 ఆకాశాన దిరిగె విమానము
కాధారము భువియైనదిరా
ఆవిధి నీమది బ్రహ్మాంకితము
అగునట్టుల చరియించుమురా ॥ శ్రీ ॥

204 ఇంటిలోన వెలుగీయని దీపము
మింటి కెగసి ఏమున్న దిరా
కంటిలోన వెలిగెడు కాంతులను
గాంచని బ్రతుకింకెందుకురా ॥ శ్రీ ॥

205 ఇంద్రియాలలో జిక్కిన మనసు
ఇబ్బందులు పడుచున్నదిరా
ఇహమున సద్గుణ సంపదలున్నను
ఈశ్వరుడే కరుణించునురా ॥ శ్రీ ॥

206 పంటకు నీరందియని వాగు
పరుగులు నురుగులు ఎందుకురా
వెంటనున్న భగవానునిదెలిసి
వేడని జన్మంబెందుకురా ॥ శ్రీ ॥

207 బంగళాలు బంగారమున్నను
బొంగులె చివరకు దిక్కగురా
రంగు మీర నీ ఆత్మారాముని
రాత్రింబంగళ్ళు మరువకురా ॥ శ్రీ ॥

208 మనసొక్కటై అనేక విధముల
మార్గాల మసలు చున్నదిరా
మనసుకు గమ్యపు మార్గముదెలిపి
మహాత్మునిగ జీవించుమురా ॥ శ్రీ ॥

209 నీరుపాలలో జేరిన వెంటనే
తీరు మార్చుకొనుచుండునురా
ఆ రీతిగ బ్రాహ్మైక్యము పొందెడి
అలవాటు నభ్యసించుమురా ॥ శ్రీ ॥

210 తిరిగిరాని నీ స్థితి బోధించెడి
గురు మూర్తిని దర్శించుమురా
మరుగు దెలుసుకొని మనసు నిలుపుకొని
మహా మనీషివై బ్రతుకుమురా ॥ శ్రీ ॥

211 నది సాగరమున ప్రవేశించిన
నామరూపంబులుండవురా
విధి విధానమున బ్రహ్మోనుపాసన
మదిలో చేసి తరించుమురా ॥ శ్రీ ॥

212 జీవిత గమ్యము మోక్షమనుకొని
నీవిక నాలోచించుమురా
జీవితాంతము సమదృష్టి గలిగి
జీవించుటయే మోక్షమురా ॥ శ్రీ ॥

213 కళ్ళెము లేని గుఱ్ఱము మాదిరి
కలిగి మానసము తిరుగునురా
ఎల్లవేళలో గురుకృప యనెడి
కళ్ళెము బట్టి చరించుమురా ॥ శ్రీ ॥

214 మూడవస్థలను గూడి జీవుడు
మూర్ఖుడయ్యి చెడుచుండెనురా
తోడుగ తూర్యాతీతము దెలిసి
వేడుకతో జీవించుమురా ॥ శ్రీ ॥

215 కొంగలు హంసలు ఒకే రూపమై
నింగిలోన కనిపించునురా
దొంగ గురువులను నమ్మకున్నచో
భంగపడుచు దు ఖింతువురా ॥ శ్రీ ॥

216 భోగ సంపదల మెరపులన్నిక్షణ
భంగురమని భావించుమురా
సాగిసాగి బ్రతుకే నీ ఆయువు
చంచలమైనది తెలియుమురా ॥ శ్రీ ॥

217 సంసారంబను సంద్రము ప్రక్కన
సదాశివుని వొడ్డున్నదిరా
సద్గురు సాధన తెడ్డును చేకొని
సముద్రము దాటుచుండుమురా ॥ శ్రీ ॥

218 సర్వతీర్థమయమ్మైనది గీతా
సారంబెరిగి మెలంగుమురా
సర్వతే జముదయించు నీలోపల
సాక్షాత్కరించు చుండునురా ॥ శ్రీ ॥

219 గోడకు వేసిన సున్నము మాదిరి
వీడక గురువుతో నుండుమురా
వేడుకతో పరమాత్మసన్నిధి
గూడెడి మార్గము చూపునురా ॥ శ్రీ ॥

220 దేవుని పలికరమీశరీరమని
దెలిసిధర్మమున నడువుమురా
దేనినైన నీ వాశించక భువి
దేవుని గూర్చితపించుమురా ॥ శ్రీ

221 శాస్త్రవిధుల నుల్లంఘించినచో
సర్వ దుఃఖములు గలుగునురా
సమాజముకుమేలొనరించుటకే
శాస్త్రములున్నవి తెలియుమురా ॥ శ్రీ ॥

222 సత్యమతము స్థాపనగావించిన
శాంతి పథము వెలుగొందునురా
శాంతము సత్యము భగవంతుండై
సదాసుఖములందించును రా ॥ శ్రీ ॥

223 కరుణా మతమును వృద్ధిచేసిన
కరువు కాటకాలుండవురా
ఇరస్సు జ్ఞానమతమువ్యాపించిన
ధరణి వర్ధిల్లు చుండునురా ॥ శ్రీ ॥

224 దైవమతంబు ప్రతిష్ఠన నచ్చిన
ధరణికి శాంతిలభించునురా
ధర్మమతమునీవృద్ధిరించిన
ధాత్రి స్వర్గముగు చుండునురా ॥ శ్రీ ॥

225 సమస్త ప్రాణుల యందు చరించెడి
సమదయతన్ను గ్రహింపుమురా
సదనశించని పరబ్రహ్మ సం
స్మరణాదుల విడనాడకురా ॥ శ్రీ ॥

226 వాదభేదరహితుడవై నిత్యము
యథార్థమును గమనించుమురా
సదార్థమే గురుసహస్రారమని
పట్టు విడక ధ్యానించుమురా ॥ శ్రీ ॥

227 నిరంజనుండైనట్టి సద్గురుని
నీవ రాధన చేయుమురా
పరబ్రహ్మమును పొందగోరెడి
ప్రయత్నాలతో నుండుమురా ॥ శ్రీ ॥

228 చింతచికాకులు విడచి నడ చిన
ంలో మేలు జనించునురా
ంగసంగరూపుడైన సద్గురు
...ములకు మ్రొక్కుమురా ॥ శ్రీ ॥

229 అమృత మెక్కడనోలభించునని
ఆరాటముతో దిరుగకురా
ఆత్మశాంతి క్షమ దయాగుణములే
అమృతమని భావించుమురా ॥ శ్రీ ॥

230 ప్రణవ మంత్రమను ఓంకారంబును
పట్టుబట్టి జపియించుమురా
అనువుగ చిత్తము మరల్చినచో నీ
అఘములు నశించి పోవునురా ॥ శ్రీ ॥

231 ప్రయత్నమనియెడి నాగలి బట్టి
పొలము దున్నుకొనుచుండుమురా
ప్రార్థనతోడుత కలుపుతీసిన
పంట పుష్కలము పండునురా ॥ శ్రీ ॥

232 నిత్యానందంబనెడి పంటకు
నిరంతరముకృషి చేయుమురా
విత్తనంబులను నాటి భక్తితో
వివేక వర్షమొసంగుమురా ॥ శ్రీ ॥

233 పరీక్ష కాలము వచ్చుచున్నది
పాపంబులనొనరించకురా
పవిత్ర భావముతో చరించిన
పరమేశుడు కనుపించునురా ॥ శ్రీ ॥

34 ఎవరికి వారే యమునాతీరే
ఎల్లవేళ భావించుమురా
ఎవరికివారే దైవమార్గమును
వెదకులాడుకొనవలయునురా ॥ శ్రీ ॥

235 అగ్ని లేనిదే వంటలు వండుట
అసాధ్యమని భావించుమురా
అటులే జ్ఞానములేని మోక్షము
అందదనుచు గుర్తెరుగుమురా || శ్రీ ||

236 అజ్ఞానముతో అలుముకున్నదే
అదియే బంధనమనుకొనరా
విజ్ఞానముతో విడిచి వేయుటే
విముక్తి మార్గంబైనదిరా || శ్రీ ||

237 చీకటి నిర్మూలము చేయుటకై
చిరు దీపము కావలయునురా
ప్రకటముగ మాయను జయించుటకు
పవిత్ర జ్ఞానము బడయుమురా || శ్రీ ||

238 అంతా మిథ్యయటంచుదలంచిన
చింతలునీదరి జేరవురా
ఆధ్యాత్మిక శిఖరాల కెదిగి నీ
వఖండ జ్యోతిని కనుగొనరా || శ్రీ ||

239 నీటిన బుట్టిన బుడుగ మాదిరి
నీ శరీరమిటు వచ్చెనురా
కాటిలోనబడి కాలిపోవును
ఏటికి వ్యామోహంబులురా || శ్రీ ||

240 ముద్దుగ కనబడు ఆభరణాలకు
మూలము బంగారము గదరా
ముల్లోకాలకు బ్రహ్మమొక్కటే
మూలపదార్థంబనుకొనరా || శ్రీ ||

[illegible] ||

241 బియ్యమునుండి నూకను వేరుగ
చెయ్యవచ్చునని తెలియుమురా
చయ్యన దుర్గుణముల నెడబాసిన
సాయుజ్యమ్ము వరించునురా ॥ శ్రీ ॥

242 వేదాలనుండె మహావాక్యములు
వెలుబడెనని మదిదెలియుమురా
బోధలమర్మము దెలిసి జీవాత్మ
భేద భావముల వదలుమురా ॥ శ్రీ ॥

243 నిర్మలమైనటువంటి బ్రహ్మమును
నేనేయనుచు చరించుమురా
కర్మ బంధములు నశించిపోవును
కడకు ముక్తి పదమందునురా ॥ శ్రీ ॥

244 ఔషధములు సేవించినవానికి
అనారోగ్యంబులుండవురా
ఔపాసన ధ్యానాదులానర్చిన
అవిద్య రోగాల్ నశించురా ॥ శ్రీ ॥

245 ఆత్మ జ్ఞాని నిష్ఠాపరుండు పర
మానందముతో నుండునురా
యావత్తు దృశ్య ప్రపంచమంతయు
ఆత్మయందు లయ మగుగదరా ॥ శ్రీ ॥

246 స్వస్వరూప సంధానమె ముక్తి
స్వరూపమని గుర్తెరుగుమురా
సాక్షాత్కారంబైన పరమాత్మ
సందులేక ఇమిడున్నదిరా ॥ శ్రీ ॥

247 నిజము తెలియ లేనంత కాలము
నీవు భ్రమకులోనౌదువురా
అంటి రూపు కనుగొన్న క్షణములో
అంధత్వమ్ము నశించునురా ॥ శ్రీ ॥

248 రాగద్వేషాది రాక్షసులనెడి
రోగములను మర్ధించుమురా
యోగివై సదా యుండెడి ఆత్మను
యోగముతో గుర్తెరుగుమురా ॥ శ్రీ ॥

249 యధార్థానికి బ్రహ్మను మించిన
పధార్థమే లేదనుకొనరా
సదా బ్రహ్మ సంధానుడవైన
అదేనీవయి తరింతువురా ॥ శ్రీ ॥

250 జీవుడు దేవుండైనాడనుచు
భావించిన చెడిపోదువురా
పావన ధ్యానములో మునింగితే
దేవుడు జీవుండౌకడేరా ॥ శ్రీ ॥

251 బాధయనియెడి జీవితముననాక
భాగమైనదని తెలియుమురా
మోదముతో జీవితము బాధలని
భేదమొందక చరించుమురా ॥ శ్రీ ॥

252 మురారి చూపిన ముక్తి మార్గము
విరాన గనుగొని తరించరా
పరమేశ్వరుని అనుగ్రహముచే
పరమ పదములభియించునురా ॥ శ్రీ ॥

ఓం శాంతి

హాస మె తేజస్సు సహింప నైనదే శాంతము



ఓం శివభక్త మార్కండేయాయనమః

1 మార్కండేయుని దివ్యచరితము
మనసారగవిని తరించుడీ
మరణబయంబులు తొలుగజేసిడి
మౌనికులోత్తమ చరితమిది ॥మా॥

2 మున్నుకృతాయుగమందు మృకండుం
డను పుణ్యపురుషుడుండెన్
అనువుగ మరుద్వతిని పెండ్లి సియు
ఆనందముతో నుండెన్ ॥మా॥

3 గృహస్థ దర్మంబుల పాటించుచు
నిహములో పేరు బడసెన్
అహర్నిశలు గిరిజామనోహరుని
ఆరాదించుచునుండెన్ ॥మా॥

4 అతిధుల నబ్యాగతుల మన్నలు
అందిరి ఆదంపతులు
అతివినయ శీల ముల పాటించుచు
ఆదర్శవంతులైరి ॥మా॥

5 దండి బాగ్యములు గలిగియుండినను
తపించిరి సంతులేకన్
నిండు మనంబున శంబుని గొలుచుచు
నుండిరి బేదము తోడన్ ॥మా॥

6 మునిగణంబులొకనాడు బ్రహ్మాదే
వుని దర్శనార్థమునకున్
జనవలెనని యోచించి మృకండు
మునికెరి గించగ వినగన్ ॥మా॥

7 మీతోనేవచ్చెదనని ప్రీతిగ
మృకండు మహర్షి పలికెన్
సంతోషముతో రమ్మని దెలుపగ
సత్యలోకమున కరిగెన్ ॥మా॥

8 సత్యలోక ద్వారంబున నిలబడి
నన్నుతిచే సెను బ్రహ్మన్
సత్వరమె ద్వారపాలుడు గనుగొని
సంతానము తానడిగెన్ ॥మా॥

9 సంతానము లేదని మృకండుముని
చింతించుచుతా పలికెన్
అంతటద్వారపాలుడెదుర్కొని
ఎంతో కోపము చెందెన్ ॥మా॥

10 ఎంతవాడైన సంతులేకున్న
పితౄణంబేరాదు ఇటకున్
మరలిపొమ్ము నిలువక వేగిరమున
మహా పాతకుడ వనియెన్ ॥మా॥

11 చింతాక్రాంతుండగు మృకండునికి
చిరుచెమటలు మదినిండన్
మంతనమున దు ఖించుచు ఇంటి
మార్గమునకు జనుదేరెన్ ॥మా॥

12 అంతలోనతన యింటికి పతివ్రత
అనసూయదేవి వచ్చెన్
అది చూచిన అమరుధ్వతీవతి
అతిథి పూజ గావించెన్ ॥మా॥

13 చల్లని మనసుతొ అనసూయదేవి
పిల్లలెందరని యడిగెన్
గొల్లున ఏడ్చుచు మరుద్వతీసతి
పిల్లలు లేరని పలికెన్ ॥మా॥

14 క్రోదావేశముతో అనసూయ
బాదపడుచు నిటు పలికెన్
గొడ్రాలివియ్యై అతిథి పూజలు
గొప్పగ చేసితివెటులన్ ॥మా॥

15 సంతులేని వారింట అతిథులకు
సన్మానముతగదనియెన్
అంతమరుద్వతి నవమానించి
అరిగెను తన నెలవునకున్ ॥మా॥

16 అంతట మృకండు డశ్రుదారలతో
అరుదెంచియు తా కూర్చుండన్
అవమానముతో నున్న మరుద్వతి
అభిప్రాయ మెరిగింపన్ ॥మా॥

17 తరుణీమణి! సంతానము గూర్చి
తపమునకు పోయి వత్తున్
చింతవలదు శంభుని వరంబుతో
సంతుబడసెదను త్వరగన్ ॥మా॥

18 అనుచుమృకండుండామరుధ్వతి
ఆజ్ఞతో అడవికి జేరెన్
అనువుగతపముకు సరిపడు స్థలమును
కనుగొనియట గూర్చుండెన్ ॥మా॥

సహించనిదే అశాంతి। పట్టుకు ద్వేష బంధము॥

19 వ్యాఘ్రచర్మమున గూర్చుండియుతా
పారవశ్యమున నుండెన్
వాయు బక్షణము చేయుచునాముని
వదలక ఈశుని వేడెన్ ॥మా॥

20 పద్మాసనమును వేసికొన్నాండ్లు
పరమే శ్వరుని గొలువన్
బగబగ ఎండలోతనువు మాడ్పించి
పాలలోచనా! యనియెన్ ॥మా॥

21 నవరంధ్రమ్ములు మూసికొన్నాండ్లు
నాగభూషనుని వేడెన్
బువిపై శిరమును మోపి కొన్నాండ్లు
బవుని కొరకు తపియించెన్ ॥మా॥

22 చలికాలంబున మంచుకొండలో
చలించక తపము చేసెన్
పులిచర్మాంబర! కరినమేల! యని
అలసి పోయితానుండెన్ ॥మా॥

23 నటరాజా! నాగతి నీవేయని
నయనముల నీరు గార్చెన్
తటకునరమ్మిటు నిటలనయన! నే
తాళజాలనని పలికెన్ ॥మా॥

24 గంగాదరుడు ఘల్లున వచ్చియు
కనబడి మృకండు బిలువన్
కనులు తెరచి మునివరుడు శంకరుని
కాళ్ళపైనబడి మ్రొక్కెన్ ॥మా॥

25 సంతానముకొరకై తపించితి
సాంబసదాశివ! యనగన్
చింతదీర్చెదను సంతునిచ్చెదను
చీకాకుపలదని పలికెన్ ॥మా॥

26 శతవత్సరముల దుర్గుణుండగు
సుతుడొక్కడు కావలెనా?
మతి మంతుడు అల్పాయుష్యము గల
మాన్యుడొకడు కావలెనా? ॥మా॥

27 అదివిని మృకండుడాలోచించి
ఆదిభిక్షుగొని యాడెన్
అల్పాయుష్యము గల మేధావిని
అందించుమటని వేడెన్ ॥మా॥

28 పదునారేండ్లాయుష్యము గలిగిన
బాలునిచ్చి హరు డేగెన్
మది సంతోషంబొంది మృకండుడు
మరుద్వతి చెంతకేగెన్ ॥మా

29 ఆదంపతులన్యోన్య దాంపత్య
మనుభవించి సుఖపడగన్
హరుని అనుగ్రహమున మరుద్వతి
అపుడే గర్భము దాల్చెన్ ॥మా॥

30 నవమాసంబులు నిండి మరుద్వతి
నందను గనుగొని మురిసెన్
భువిలో బాలుని జాతక కర్మను
బుధజనులతో జేయించెన్ ॥మా॥

31 మాఘశుద్ధ తదియ సోమవారము
మార్కండేయుడు బుట్టెన్
మౌనివరుల రప్పించి శుభదినం
బందు పేరు బెట్టించెన్ ॥మా॥

32 మార్కండేయుండనెడి నామ మిడి
మౌని గణంబులు వెడలెన్
మహాభాగ్యమని మార్కండేయుని
మరుద్వతీసతి పెంచెన్ ॥మా॥

33 శుక్ల పక్ష చంద్రుని మించియుతా
సుందర బాలకుడెదిగెన్
చూపరులందరి మన్ననలందుచు
చూడముచ్చటగనుండెన్ ॥మా॥

34 పంచాబ్దంబులు నిండగ బాలుని
పాఠశాలలో చేర్పించెన్
అంచితంబుగ చతుర్వేదముల
పొంచిపొంచి చదువగ సాగెన్ ॥మా॥

35 దినదినాభివృద్ధి చెందుచుండగ
దిగులు గలిగె తలిదండ్రులకున్
ఎనలేని దు ఖమావహించగ
మునినారదుడటకే తెంచెన్ ॥మా॥

36 వారి దు ఖములు నివారించుటకు
నారదుండిటుల పలికెన్
కోరికతో మార్కండేయుని హరు
జేరితపంబొన రించుమనెన్ ॥మా॥

37 పుత్ర వాత్సల్యమున దంపతులు
పుత్రుని విడజాలరైరి
పురహరుని గూర్చితపంబొనర్చగ
పూనితినని బాలుడు పలకన్ ॥మా॥

38 నిక్కంబుగనిను విడువజాలము
దిక్కెవ్వరు మాకనిరి
ఎక్కడిదీ పుత్రేషణ? మీకు
చక్కగ ఆలోచించుమనెన్ ॥మా॥

39 తల్లి దండ్రులెందరైరొతనువుకు
ఉల్లమందు గుర్తెరుగు మనెన్
వెల్లిపోదు ఎన్నాండ్లకైన మీ
వల్లలాభమేమున్న దనెన్ ॥మా॥

40 బాలుని వైరాగ్యముకు దంపతులు
బాధా మనస్కులగుచున్
ఫాలాక్షుని తపమాచరించుటకు
పంపిరి బాలుని త్వరగన్ ॥మా॥

41 తపమొనర్చుటకు మార్కండేయుడు
తక్షణ మడవికి జనియెన్
అపరశంకరునివలె బాలకుడు
ఆరాధన మొదలిడియెన్ ॥మా॥

42 ఇసుకను కుప్పగ చేసి లింగమును
ఇంపుమీర పూజించెన్
పశుపతి యితడే యని బావించి
పంచాక్షరి పఠియించెన్ ॥మా॥

43 త్రికాల సంధ్యలోనర్చుచు బాలుడు
త్రిశూలధారుని వేడెన్
అకాలమృత్యువు తొలంగవలెనని
అధిక శ్రద్ధ వహియించెన్ ||మా||

44 బాలుడీ విధము దీక్షవహించగ
కాలయముడు గుర్తెరిగెన్
పాలాక్షుండు ప్రసాదించిన పదు
నారేండ్లాయువు ముగిసెన్ ||మా||

45 బాలుని ప్రాణాల్ దీసుక రమ్మని
కాలుడు బటులను బంపెన్
గోలచేయుచును యమదూతలుముని
బాలుని చెంతకు జేరన్ ||మా||

46 మార్కండేయుడు తన్మయత్వమున
మాహేశుపూజల మునిగెన్
మరణమాసన్నమైన దనుచుకిం
కరులు పాశమును వేయన్ ||మా||

47 భగభగ మంటలు మండు చుండి ఆ
బాలుని చుట్టుగ నిలచెన్
ఖుగ్గుల్లు జెంది యమబటులు వెంటనె
దిగులుగ యమపురి కేగన్ ||మా||

48 అదియు చూచి యముడాగ్రహమ్ముతో
అపుడే మహిషమునెక్కెన్
అతి భయంకరాకారముదాల్చి
ఆముని బాలుని జేరెన్ ||మా||

49 బాలసూర్య ప్రకాశవదనుడగు
బాలుని యముండు గాంచెన్
జాలి గుండెతో సూర్యనందనుం
డాలోచించుచు నిలిచెన్ ॥మా॥

50 పాలలోచన! ప్రాణముగొనుటకు
కాలుండేతెంచెన్
నీలకంధరా! గతినీవేయని
ఆలింగనమున వేడెన్ ॥మా॥

51 అదిచూచియు యముడా బాలుని గని
ఆగ్రహించియిట్లని యెన్
విధిప్రకారము మరణము దప్పదు
ఎదురించుట తగదని యెన్ ॥మా॥

52 నిండుమనంబున మార్కండేయుడు
రెండు చేతులను మోడ్చెన్
దండధరా! నన్ననుగ్రహించి
త్వరలో పొమ్మని వేడెన్ ॥మా॥

53 కనులెర్రజేసి యమధర్మరాజు
కాలఫాశమును గొనియెన్
మునిబాలకుని మెడలో వేసియు
ముక్కోపముతో నుండెన్ ॥మా॥

54 హర హర శంకర! ఆపద్బాంధవ
సరగున రారా! గిరివాసా!
పరమేశ్వర! నా ప్రాణాధారా!
పాలించుము పన్నగ భూషా ॥మా॥

55 బాలుండిటు ప్రార్థించగ పాశము
నీలకంఠుని మెడ చుట్టుకొనెన్
ఫాలాక్షుడు పటపటలింగంబున
శూలపాణియై కనబడియెన్ ॥మా॥

56 అగ్నినేత్రుడావేశము జెందియు
యమధర్మరాజు నెదురించెన్
అరరే ఎంతటి అహంకారివని
అపుడు శూలమున పొడిచెన్ ॥మా॥

57 పిడుగు పడిన చందంబునయముడు
ఒడలు మరచి పడిపోయెన్
తడబడి చూచిన మార్కండేయుడు
బడలికచే బయ మొందెన్ ॥మా॥

58 చిరంజీవి! మార్కండేయా! యని
శిరమున హస్తము మోపెన్
మరినీ కోరిక విన్నవించుమని
మహేశ్వరుడు వచియించెన్ ॥మా॥

59 దయామయా! నా మొరాలకించి
ధర్మరాజు బ్రతికింపుమనెన్
నయముగ నీవన్నటుల చేతునని
నాగభూషణుడు పలికెన్ ॥మా॥

60 దండధరా! లెమ్మనుచు ఈశుడు క
మండల జలమును జల్లెన్
కొండవలెను నిలుచుండి కాలుడు
రెండు చేతులను మోడ్చెన్ ॥మా॥

61 చిరకాలము జీవించి జగతిలో
చిరంజీవివై నిలువుమనెన్
దరలో నీ సాటెవరులేరని
పురహరుండు దీవించెన్ ॥మా॥

62 భూమ్యాకాశములుండెడి వరకు
పుణ్యాత్ముడవై యుందువనెన్
కామ్యములను పండించుచు జగతికి
కల్పవృక్షముగ నుండుమనెన్ ॥మా॥

63 దివిపై నుండిన దేవగణంబులు
భువి మార్కండేయుని జేరన్
సవినయముగ సంపూర్ణ దీవనలు
సమర్పించి యిట్లనియెన్ ॥మా॥

64 లోకకళ్యాణమునకై ధరలో
నీకు కళ్యాణమనియెన్
ప్రాకటముగ ధూమ్రవతీ సతిని
పరిణయమొనర్చి వెడలెన్ ॥మా॥

65 సావధానముగ మార్కండేయుడు
పావనయజ్ఞము జేయన్
బావనమౌని యజ్ఞకుండమున
బ్రహ్మతేజమున బుట్టెన్ ॥మా॥

66 కమల నాభుదరి జేరి బావనుడు
క్రమముగ తంతుల గొనియెన్
అమల చరితుడా రేకులతోడ
అద్భుత వస్త్రాల్ నేసెన్ ॥మా॥